నమస్తే తెలంగాణ
నల్లగొండ
5 | నల్లగొండ, గురువారం 4 జూలై 2024 | NALGONDA

ఎస్సీ స్టడీ సర్కిల్‌లో శిక్షణకు దరఖాస్తులు

సూర్యాపేట అర్బన్, జూలై 3 : హైదరాబాద్‌లోని రాష్ట్ర ఎస్సీ స్టడీ సర్కిల్‌లో నిర్వహించే సివిల్స్, ప్రిలిమినరీ, మెయిన్స్‌కు 10 నెలల ఉచిత శిక్షణకుగానూ జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని స్టడీ సర్కిల్ డైరెక్టర్ చిట్టిపాక రాములు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు రాత పరీక్ష నిర్వహించిన అనంతరం ఎంపిక ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తి కలిగి, అర్హత ఉన్న అభ్యర్థులు TSSTUDYCIRCLE.CO.IN వెబ్ సైట్‌లో ఈ నెల 10 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు జూలై 21న హైదరాబాద్‌లో ఎంపిక పరీక్ష ఉంటుందని, పూర్తి వివరాలకు 9989129935 నంబర్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ నారాయణరెడ్డి, ఎస్పీ శరత్‌చంద్ర పవార్

వన మహోత్సవంలో అందరూ భాగస్వాములు కావాలి

- జిల్లా వ్యాప్తంగా 66.06 లక్షల మొక్కలు నాటాలి
- రహదారులకు ఇరువైపులా.. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మొక్కలు నాటాలి
- నల్లగొండ కలెక్టర్ నారాయణరెడ్డి
- ఆయా శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్

నల్లగొండ, జూలై 3 : ఈ ఏడాది వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా 66.06 లక్షల మొక్కలు నాటాలని నల్లగొండ కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయం నుంచి ఎస్పీ శరత్ చంద్ర పవార్‌తో కలిసి బుధవారం అయన వివిధ అంశాలపై జిల్లా, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన మహోత్సవంలో నాటిన ప్రతి మొక్క బతుకాలని, మొక్కలు నాటేందుకు సరైన స్థలాలను ఎంపిక చేయాలని అన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటాలని తెలిపారు. నాటిన మొక్కలు బతికేలా సంరక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. మొక్కల సంరక్షణ విషయమై ఫీల్డ్ అసిస్టెంట్ మొదలుకొని మేట్ వరకు శిక్షణ ఇవ్వాల్సిందిగా డీఆర్‌డీఓను ఆదేశించారు. రహదారులకు ఇరువైపులా స్థలం ఉంటే బహుళ వరుసల మొక్కలు నాటాలని, సంబంధిత శాసన సభ్యులను మొక్కలు నాటే కార్యక్రమానికి ఆహ్వానించాలని చెప్పారు. జిల్లా అధికారులు వారికి నిర్దేశించిన లక్ష్యం ప్రకారం మొక్కలు నాటడాన్ని పూర్తి చేయాలని తెలిపారు. అటవీ భూములు ఎక్కడా అన్యాక్రాంతం కావడానికి అవకాశం ఇవ్వకూడదని, ఎఫ్ఆర్‌ఓలు వారి పరిధిలో అటవీ భూముల సరిహద్దులను ఏర్పాటు చేయాలని చెప్పారు. జిల్లాలో ఇసుక అక్రమ రవాణా జరుగకూడదని, అవసరమైన చోట 'మన ఇసుక వాహనం' ద్వారా మాత్రమే సరఫరా చేయాలని, ఇసుక రవాణాలో అక్రమాలు జరిగినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సీజనల్ వ్యాధుల విషయంలో గ్రామ స్థాయి బృందాలు అప్రమత్తంగా ఉండాలని, తాగు నీరు, శానిటేషన్‌ను పరిశీలించి ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని అన్నారు. గురువారం ఉదయం 9 11 గంటల వరకు గ్రామ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి, అనంతరం 11 నుంచి మధ్యాహ్నం రెండు గంటలలోపు తాగు నీటి ట్యాంకులు, లీకేజీలు, మరమ్మతులు పరిశీలించాలని, ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే తక్షణమే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. పారిశుధ్యం విషయంలో గ్రామమంతా తిరిగి చర్యలు చేపట్టాలని తెలిపారు. ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ ఎక్కడైనా అటవీ భూములు అన్యాక్రాంతం అవుతుంటే తమకు సమాచారం అందిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఇసుక విషయంలో సమస్య ఉన్నట్లయితే స్థానిక ప్రజాప్రతినిధులకు సైతం సమాచారం ఇచ్చి వారి భాగస్వామ్యంతో పరిష్కరించేందుకు చూడాలని తెలిపారు. కొత్త చట్టాలు అమల్లోకి వచ్చినందున పోలీస్ అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా అటవీ శాఖ అధికారి రాజశేఖర్ మొక్కలు నాటడంపై సలహాలు, సూచనలు అందజేశారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర, డీఆర్‌డీఓ నాగి రెడ్డి, జడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్ రెడ్డి, రెవెన్యూ, పోలీస్, అటవీశాఖ అధికారులు, ఆర్డీఓలు, తాసీల్దార్లు, ఎంపీడీఓలు తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.


బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నాయకులు

ప్రజా సమస్యలపై పోరాడాలి

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్

ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్‌ను కలిసిన ఉమ్మడి జిల్లా నేతలు

నల్లగొండ ప్రతినిధి, జూలై03(నమస్తే తెలంగాణ) : నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపైన పోరాడుతుండాలని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ పార్టీ నేతలకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎర్రవల్లిలోని ఫామ్‌హౌస్‌లో బుధవారం మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాకు చెందిన కీలక నేతలు, ప్రజా ప్రతినిధులు కేసీఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్ వారితో సమావేశమై మాట్లాడారు. ఎన్నికల్లో అమలు సాధ్యం కానీ హామీలతో ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయడం చేతగాక పలు రకాల జిమ్మిక్కులతో ప్రజలను పక్కదారి పట్టిస్తూ పబ్బం గడుపుకుంటున్నదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ నైజం మరోసారి అర్థమైన ప్రజలు, ఓటేసి పొరపాటు చేశామని నాలుక కరుచుకుంటున్నారని కేసీఆర్ అన్నారు. తెలంగాణలో మున్నెన్నడూ లేని విధంగా ప్రశాంతమైన పాలన ద్వారా పదేండ్లపాటు సంక్షేమం, అభివృద్ధిని అందిస్తూ అన్ని వర్గాలకు అండగా నిలబడ్డ బీఆర్ఎస్ పార్టీని తిరిగి తెలంగాణ సమాజం కోరుకుంటున్నదని కేసీఆర్ ఈ సందర్భంగా తెలిపారు. కేసీఆర్ మీద ద్వేషంతో, అసంబద్ధ ప్రకటనలతో, ప్రజా ఆకాంక్షలకు విరుద్ధంగా నడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం మీద ప్రజలు తిరుగబడే రోజులు త్వరలోనే రానున్నాయని స్పష్టం చేశారు.

అప్పటి వరకు పార్టీ నేతలు, కార్యకర్తలు అంతా ప్రజల్లోనే ఉండాలని సూచించారు. గెలుపు ఓటములకు అతీతంగా తెలంగాణ సమాజం మనకు ఎల్లవేళలా అండగా ఉందని, భవిష్యత్తులోనూ ఉంటుందని కేసీఆర్ ప్రకటించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, రమావత్ రవీంద్ర కుమార్, గాదరి కిశోర్ కుమార్, నల్లమోతు భాస్కర్‌రావు, చిరుమర్తి లింగయ్య, పైళ్ల శేఖర్ రెడ్డి, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, కంచర్ల భూపాల్ రెడ్డి, బొల్లం మల్లయ్య యాదవ్, నోముల భగత్, బూడిద భిక్షమయ్య గౌడ్, తిప్పన విజయసింహా రెడ్డి, నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి, ఒంటెద్దు నర్సింహారెడ్డి, చెరుకు సుధాకర్, అన్నభీమోజు నాగార్జునచారి పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు ప్రతి గడపకూ అందాలి

- సమష్టి కృషితో జిల్లా అభివృద్ధి
- జడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికాయుగంధర్‌రావు


జడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికాయుగంధర్‌రావును సన్మానిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట, జూలై 3 : ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందాలని, జిల్లా అభివృద్ధికి అధికారులు, ప్రజా ప్రతినిధులు సమష్టిగా కృషి చేయాలని జడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికాయుగంధర్‌రావు అన్నారు. జడ్పీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జూన్ 4తో పదవీ కాలం ముగియనుండడంతో జిల్లాలో జడ్పీ నిధులతో చేపట్టిన పలు పథకాలు, కార్యక్రమాలను వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మందుల సామేల్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయం, నీటి పారుదల రంగాలపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ప్రభుత్వం త్వరలో పాఠశాలల్లో ఉపాధ్యాయులను భర్తీ చేయనుందని, ప్రతి పాఠశాలలో విద్యాబోధన మెరుగ్గా సాగేందుకు మౌలిక వసతులు కల్పిస్తున్నారని చెప్పారు. వర్షాలు పడుతున్నందున జ్వరాలు, వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా నేరేడుచర్ల జడ్పీటీసీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దిర్శంచర్ల నుంచి నేరేడుచర్లకు మార్చాలని, వైద్యులు, సిబ్బందిని నియమించాలని సభ్యులు కోరారు. హుజూర్‌నగర్ లింగగిరి పీహెచ్‌సిలో సిబ్బంది గొడవలు ఉన్నందున తనిఖీ చేపట్టి మార్చాలని, సబ్ సెంటర్స్ పనులు పూర్తి చేసి చెల్లింపులు చేయాలని తెలిపారు. తుంగతుర్తి ప్రాంతంలో ఆర్ఎంపీలు తమ సామర్థ్యానికి మించి వైద్యం అందిస్తున్నారని, ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని చెప్పారు. పెన్‌పహాడ్ అనంతారం పీహెచ్‌సీలో సిబ్బందిని నియమించాలని, అనంతగిరి సబ్ సెంటర్స్ నిర్మాణ పనులు చెల్లింపులు చేయాలని కోరారు. పాలకీడు పీహెచ్‌సీలో వైద్యులు, సిబ్బందిని నియమించాలని, అర్వపల్లి దేవస్థానం దేవాలయ భూమిలో వైన్‌షాప్ పెట్టి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగుతుందని చర్యలు తీసుకోవాలని తెలిపారు. కాసరబాద సబ్ సెంటర్ స్లాబ్ చేపట్టాలని సూర్యాపేట జడ్పీటీసీ జీడి భిక్షం కోరారు. జడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ మాట్లాడుతూ రైతులకు, గృహాలకు నాణ్యమైన విద్య అందించాలన్నారు. అర్వపల్లిలో గృహలక్ష్మి 200 యూనిట్ల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. హుజూర్‌నగర్‌లో దరఖాస్తు చేసిన కొందరికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందడం లేదని, తనిఖీలు చేయాలని చెప్పారు. కలెక్టర్ తేజస్‌నందలాల్ పవర్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి తమవంతు కృషి చేసిన జడ్పీటీసీలు, ఎంపీటీసీలకు అభినందనలు తెలిపారు. సర్వసభ్య సమావేశంలో ఎంపీపీలు, జడ్పీటీసీలు లేవనెత్తిన ప్రతి అంశాన్ని సంబంధిత శాఖల వారీగా సమీక్షించి తదుపరి చర్యలు తీసుకుంటామని చెప్పారు. అనంతరం జడ్పీ చైర్‌పర్సన్ దీపికాయుగంధర్‌రావును ఎమ్మెల్యే మందుల సామేల్, కలెక్టర్ పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ వెంకటరెడ్డి, సీఈఓ అప్పారావు, పీడీ మధుసూదన్‌రాజు, విద్యుత్ ఎస్ఈ పాల్‌రాజ్, మిషన్ భగీరథ ఎస్ఈ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మంచీ చెడులను నిర్ణయించేది కర్మ సిద్ధాంతమే

- మహా సహస్ర అవధాని, పద్మశ్రీ గరికపాటి నరసింహారావు

ప్రవచనాలు ఇస్తున్న గరికపాటి నర్సింహారావు

బొడ్రాయిబజార్, జూలై 3 : ప్రతి మనిషి జీవితంలో మంచీ చెడులను కర్మ సిద్ధాంతమే నిర్ణయిస్తుందని, కర్మ ఫలం ప్రతి ఒక్కరూ అనుభవించాల్సిందేనని మహా సహస్ర అవధాని, పద్మశ్రీ అవార్డు గ్రహీత గరికపాటి నర్సింహారావు అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రవి మహల్‌లో బుధవార రాత్రి ఆయన కర్మ సిద్ధాంతంపై ప్రవచించారు. ప్రతి జీవి జన్మించడానికి కారణం ఆ జీవి అంతకు ముందు చేసిన కర్మ ఫలాలే అన్నారు. చెడు కర్మకు ఫలితం పాపం, పాపానికి దుంఖః, మంచి కర్మకు ఫలితం పుణ్యం, పుణ్యానికి సుఖం అనుభవించాలని అన్నారు. వాటిని అనుభవించడానికి ప్రతి జీవి జన్మను తీసుకుంటుందని, ఇది హిందూ సనాతన ధర్మం చెప్పే కర్మ సిద్ధాంతమని తెలిపారు. ప్రయత్నం, కర్మను బట్టి ఫలితం ఉంటుందని, గత జన్మలో చేసిన పుణ్యం ఈ జన్మలో ఉపయోగపడుతుందని, మనిషి జీవితానికి జన్మ పత్రిక మూలమని చెప్పారు. తప్పు చేయడం మానవ సహజమని, తప్పును సరిదిద్దుకునే వాడు మహాత్ముడని తెలిపారు. ప్రతి ఓటమి గెలుపునకు మెట్టు అవుతుందని, చిన్నాటి నుంచే పిల్లలను ర్యాంకుల దిశగా తల్లిదండ్రులు ఇబ్బందులు పెడుతుండడంతో వారు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, దీంతో తల్లిదండ్రులకు గర్భశోకం తప్పడం లేదని పేర్కొన్నారు. గీతలు, రాతలు ఒట్టి భూటకమని, మంచి పనులు చేస్తే కోరిన కోర్కెలు తీరుతాయని అన్నారు. విజ్ఞానం పొందాలంటే ఎక్కడికో వెళ్లాల్సిన పని లేదని, పెద్దవాళ్ల ముందు ఓ అరగంట కూర్చొని వారితో మాట్లాడితే అపారమైన విజ్ఞానం వస్తుందని తెలిపారు. తల్లిదండ్రులు చేసిన పాపాలు పిల్లలకు సంక్రమిస్తాయనడంలో నిజం లేదని, అందుకే ధార్మికులు వీటిని వదిలి జీవించడమే ఉత్తమ జీవనగతిగా పేర్కొంటారని అన్నారు.


మాట్లాడుతున్న మాజీ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

రైతుల జీవితాలతో కాంగ్రెస్ చెలగాటం

- రైతు భరోసా ఎటుపాయె..
- కేసీఆర్ పాలనలో సుభిక్షంగా రైతులు
- మాజీ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

మోటకొండూర్, జూలై 3 : రైతులకు పెట్టుబడి సాయం అందించకుండా కాంగ్రెస్ సర్కారు రైతుల జీవితాలతో చెలగాటమాడుతున్నదని మాజీ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. నిత్యం జరుగుతున్న రైతు ఆత్మహత్యలపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మోటకొండూర్ మండల కేంద్రంలో బుధవారం బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో రైతులు సుభిక్షంగా ఉన్నారని, రైతులకు పెట్టుబడి సాయం, 24 గంటల కరెంట్, సకాలంలో ఎరువుల పంపిణీలో ఎలాంటి సమస్య ఉండేది కాదని గుర్తు చేశారు. ఎకరాకి రూ.10వేల చొప్పున నాటువేసే సమయానికి పెట్టుబడి సాయం అందించారని తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు పెట్టుబడి సాయం అందించకపోవడం బాధాకరమని, రైతులను మోసం చేస్తే పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. సాగు చేస్తేనే సాయం అనడం సరికాదని, ఎన్ని ఎకరాలకు అందిస్తారో నిర్ణయించి త్వరితగతిన ఇవ్వాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ముందు చూపు లేదని, రైతులకు కావాల్సినవి సమకూర్చడంలో విఫలమైందని తెలిపారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సూదగాని హరిశంకర్ మాట్లాడుతూ.. అన్ని రంగాలను మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కారు తీరును ప్రజలు గమనిస్తున్నారని, అధికారంలోకి వచ్చి ఏడు నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం చేతకానితనానికి నిదర్శనమని అన్నారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డి, ఎంపీపీ పైళ్ల ఇందిరాసత్యనారాయణరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొట్ల యాదయ్య, ఎంపీటీసీ పన్నాల అంజిరెడ్డి, రైతు బంధు సమితి మాజీ కన్వీనర్ ఐలయ్య, నాయకులు బీస కృష్ణంరాజు, అనంతుల జంగారెడ్డి, ఎండీ బురాన్, మల్గ గౌరయ్య, నర్సింహులుయాదవ్, మంత్రి రాజు, పన్నాల నవీన్‌రెడ్డి, జివిలికపల్లి వెంకటేశ్, లింగం, నర్సింహ, స్కైలాబ్ రెడ్డి పాల్గొన్నారు.

3,314 మంది టీచర్లకు స్థాన చలనం

- బదిలీలు, పదోన్నతులతో వివిధ పాఠశాలలకు వెళ్లిన ఉపాధ్యాయులు
- బదిలీ అయినా రిలీవ్ కాని కొంత మంది టీచర్లు
- పదోన్నతి వచ్చినా పాత హోదాకే మరికొందరి మొగ్గు

రామగిరి, జూలై 3 : ప్రభుత్వం టీచర్ల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ చేపట్టగా గత నెల 30తో ముగిసింది. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 3,314 టీచర్లకు స్థాన చలనం కలిగినట్లు జిల్లా విద్యాశాఖ అధికారులు వెల్లడించారు. వీరంతా ఆయా స్థానాల్లో విధుల్లో చేరి పాఠశాల నిర్వహణలో భాగస్వామ్యమయ్యారు. బదిలీ అయ్యి రిలీవ్ కాని ఉపాధ్యాయులు నూతన డీఎస్సీతో కొత్త టీచర్లు వచ్చే వరకు అక్కడే ఉండాల్సి ఉంటుంది.

బదిలీ అయినా పాత స్థానంలోనే టీచర్లు

ఏండ్ల తరబడి ఒకే స్థానంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఎట్టకేలకు బదిలీ కాగా ఇప్పుడే రిలీవ్ కావద్దని అధికారులు నుంచి ఆదేశాలు వచ్చాయి. దాంతో వారు పాత స్థానంలోనే కొనసాగాల్సి రావడంతో వారి ఆనందం క్షణాల్లో ఆవిరైంది. నల్లగొండ పట్టణంలోని పద్మానగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ముగ్గురు టీచర్ల పరిస్థితి అలాగే మారింది. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఇలా స్కూల్ అసిస్టెంట్, ఎస్‌జీటీ విభాగాల్లో బుధవారం వరకు జిల్లా విద్యాశాఖకు ఎంఈఓలు అందించిన సమాచారం మేరకు 82మంది ఉన్నట్లు తెలిసింది. ఈ విషయంలో అధికంగా ఎస్‌జీటీ ఉపాధ్యాయులకే తీవ్ర నష్టం జరిగినట్లు సమాచారం. ఇంకా పలు మండలాల ఎంఈఓలు జిల్లా విద్యాశాఖకు సమాచారం చేరవేడయంలో నిర్లక్ష్యం వహిస్తుండటంతో పూర్తి సమాచారం ఆలస్యమవుతుందని ఓ అధికారి తెలిపారు. బదిలీ అయి పాత స్థానంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ప్రస్తుతం ప్రభుత్వం నిర్వహిస్తామంటున్న డీఎస్సీ పూర్తయితేనే అంటే సెప్టెంబర్ తర్వాతే కొత్త టీచర్లు వచ్చే అవకాశం ఉంది.

మళ్లీ వెనుక్కి వచ్చే ప్రయత్నాలు

నల్లగొండ జిల్లాలో స్కూల్ అసిస్టెంట్, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులు తిగిరి మళ్లీ వెనుకకు వచ్చే ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. తాము పనిచేస్తున్న ప్రాంతం నుంచి దూరంగా పదోన్నతి లభించడం ఓ కారణమైతే, ఉన్నత హోదాలో పలు ఒత్తిళ్లు ఎదుర్కోవాల్సి వస్తుందని మళ్లీ డిమోషన్ వైపు కొంత మంది టీచర్లు మొగ్గు చూపుతున్నారని ఉపాధ్యాయ సంఘాల నేతలు, ఉపాధ్యాయులు వెల్లడిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఇలా ప్రయత్నం చేసే వారిలో 60మందికిపైగానే ఉన్నట్లు సమాచారం

నల్లగొండ జిల్లాలో బదిలీలు, పదోన్నతులు పొందిన టీచర్లు

ఎస్‌జీటీ బదిలీలు	1,384
ఎస్‌ఏ బదిలీలు	876
ఎస్‌ఏ పదోన్నతులు	842
ఎస్‌ఏ ప్రభుత్వ పదోన్నతులు	55
ఎల్‌పీ/పీఈటీ బదిలీలు	31
జీహెచ్ఎం పదోన్నతులు	126
మొత్తం	3,314

బదిలీ అయిన వారిని తక్షణమే రిలీవ్ చేయాలి

బదిలీ చేసిన ప్రాథమిక పాఠశాల టీచర్లను ఇంకా రిలీవ్ చేయకపోవడం దారుణం. రిలీవ్ చేయనప్పుడు బదిలీ చేసి ఏం లాభం. రేషనలైజేషన్ నిబంధనల పేరుతో అధికారులు రిలీవ్ చేయకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇది కేవలం ఎస్‌జీటీపై క్షక్య సాధింపు చర్యే. దాంతో ఉపాధ్యాయులు మనోవేదనతో ఉన్నారు. విద్యాశాఖ అధికారులు స్పందించి న్యాయం చేయాలి.

- పి.వెంకులు, జిల్లా ప్రధాన కార్యదర్శి, టీటీఎఫ్ నల్లగొండ జిల్లా

నేటి నుంచి ప్రత్యేకాధికారుల పాలన

ముగిసిన ఎంపీటీసీల పదవీ కాలం

- ఒకటి ఆపై ర్యాంకులు కలిగిన వారికి బాధ్యతలు
- రేపటితో జడ్పీటీసీల పదవీ కాలం పూర్తి
- జడ్పీ ప్రత్యేకాధికారిగా కలెక్టర్ వ్యవహరింపు

నల్లగొండ, జూలై 3 : మండల ప్రాదేశిక సభ్యుల పదవీ కాలం బుధవారంతో పూర్తి కావడంతో గురువారం నుంచి ప్రత్యేకాధికారుల పాలన మొదలవనుంది. ఎంపీటీసీల స్థానంలో ప్రత్యేకాధికారుల నియామకం ఉండనప్పటికీ ఎంపీటీసీగా గెలిచి ఎంపీపీగా ఎన్నికై మండల పరిషత్ అధ్యక్షులుగా కొనసాగుతున్న వారి స్థానంలో ప్రత్యేక అధికారులను నియమించాల్సి ఉంది. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 2019 జూలై 3 తతతతతతతతనాటికి 31 మండలాలు ఉండగా ఆయా మండల పరిషత్ అధ్యక్షులుగా ఎన్నికైన వారి స్థానంలో ప్రత్యేక పాలన ఉండనుంది. 2019, జూలై 3తో ఎంపీపీల పదవీ కాలం పూర్తి కావడంతో నేటి నుంచి ప్రత్యేకాధికారుల పాలన షురూ కానుంది. ఈ నేపథ్యంలో కలెక్టర్ సి. నారాయణ రెడ్డి 31 మండలాలకు సంబంధించి ఒకటి ఆపై ర్యాంకులు కలిగిన జిల్లా స్థాయి అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. 31 మండలాల్లో నియమించబడిన ప్రత్యేకాధికారులు గురువారం బాధ్యతలు తీసుకోవాలని ఆదేశించారు. ఇక జడ్పీటీసీల పదవీ కాలం శుక్రవారంతో పూర్తి కానుండగా జిల్లా పరిషత్ చైర్మన్ స్థానంలో ప్రత్యేకాధికారి బాధ్యతలు స్వీకరించాల్సి ఉంది. జడ్పీకి ఐఏఎస్ స్థాయి ర్యాంకర్ మాత్రమే ప్రత్యేక అధికారి ఉండాల్సి ఉండగా కలెక్టర్ నారాయణ రెడ్డి ప్రత్యేక అధికారిగా వ్యవహరించనున్నారు.

ప్రత్యేకాధికారులు వీరే..

మండలం పేరు	ప్రత్యేక అధికారి పేరు	ప్రస్తుత హోదా	ఫోన్ నంబర్
అడవిదేవులపల్లి	పి.శ్రీకాంత్	జిల్లా మార్కెటింగ్ అధికారి	7330733129
అనుముల	కె.సత్యనారాయణ	పశుసంవర్ధక శాఖ ఏడీఏ, నిడమనూరు	8639630376
చందంపేట	శామ్యూల్ జాకబ్	మైన్స్-జియాలజీ అసిస్టెంట్ డైరెక్టర్	7901627095
చండూర్	పి.రామకృష్ణ	జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి	9010651783
చింతపల్లి	బి. సక్కుబాయి	ఎస్సీ జిల్లా సంక్షేమ అధికారి	9440814566
చిట్యాల	పి. శ్రవణ్ కుమార్	జిల్లా వ్యవసాయ అధికారి	7288894477
దామరచర్ల	శ్యామ్ సుందర్	డిప్యూటీ కమిషనర్ లేబర్	9492555327
దేవరకొండ	ఇందిర	పశుసంవర్ధక శాఖ ఏడీఏ, దేవరకొండ	9440976300
గుండ్లపల్లి	ఎం.వీరప్ప	దేవరకొండ ఏడీఏ	7288894176
గుర్రంపోడు	వి.వెంకటేశ్వర్లు	జిల్లా పౌర సరఫరాల అధికారి	8008301492
కనగల్	వి.శ్రీనివాస్	పశుసంవర్ధక శాఖ ఏడీ, నల్లగొండ	9989997598
కట్టంగూర్	విజయేందర్ రెడ్డి	జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి	8121161125
కేతేపల్లి	డి. నాగేశ్వర్ రావు	డీఎం, సివిల్ సప్లయ్	7995050740
కొండమల్లేపల్లి	ఎస్.ద్వారక్	ఏడీ హ్యాండ్లూమ్స్-టెక్స్ టైల్స్	9912183164
మాడ్గులపల్లి	కె.మహేందర్ కుమార్	అసిస్టెంట్ కమిషనర్, ఎండోమెంట్	9491000683
మర్రిగూడ	డి.ఎల్లయ్య	ఏడీఏ మునుగోడు	7288894508
మిర్యాలగూడ	జె.వెంకట్ రెడ్డి	పశుసంవర్ధక శాఖ ఏడీ, మిర్యాలగూడ	9676150014
మునుగోడు	కె.మురళి	జిల్లా పంచాయతీ అధికారి	6302347016
నకిరేకల్	ఎస్.కిరణ్ కుమార్	పశుసంవర్ధక శాఖ ఏడీ, నకిరేకల్	9951344506
నల్లగొండ	జి.సంగీత లక్ష్మి	జిల్లా హార్టికల్చర్-సెరికల్చర్ అధికారి	7997725341
నాంపల్లి	కె.శ్రీనివాస్	ఏడీ సర్వే-ల్యాండ్ రికార్డ్స్ నల్లగొండ	9866167387
నార్కట్‌పల్లి	వి.రమేశ్	జిల్లా జీసీ అభివృద్ధి అధికారి	9177956580
నేరేడుగొమ్ము	నితిన్ కుమార్	ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్	9440350310
నిడమానూరు	వి. శ్రీనివాసరావు	జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి	9989997597
పీఏ పల్లి	నాగమల్లేశ్వర రావు	పశుసంవర్ధక శాఖ ఏడీ, చండూరు	9849743379
పెద్దవూర	వెంకయ్య	జిల్లా మత్స్యశాఖ అధికారి	9440374121
శాలిగౌరారం	రామారావు నాయక్	ఏడీఏ నకిరేకల్	7288894501
తిప్పర్తి	ఆర్.దస్రూ	జిల్లా ఇంటర్మీడియట్ ఆఫీసర్	9848309004
తిరుమలగిరి సాగర్	ఆర్.కిరణ్ కుమార్	జిల్లా సహకార అధికారి	9100115650
త్రిపురారం	వి.లీల	ఎస్డీసీ, ఏఎంఆర్పీ	9490610487
వేములపల్లి	బి.శ్